క్లుప్తంగా

బీఆర్ఎస్‌తో ఒప్పందం అవసరమే లేదు

చౌటుప్పల్ : బీఆర్ఎస్ పార్టీతో ఒప్పందం చేసుకోవాల్సిన అవసరం తమ పార్టీకి లేదని, కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. శనివారం పట్టణంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మునుగోడు ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వద్ద కాంగ్రెస్ రూ.25కోట్లు తీసుకుందని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చెప్పిన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. డబ్బులు తీసుకోవాల్సిన అవసరం తమకులేదన్నారు. ఇప్పటికే ఈ విషయంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈటలకు సవాల్ విసిరారని తెలిపారు. భాగ్యలక్ష్మి దేవాలయానికి రావాలని డిమాండ్ చేశారు. బీజేపీవన్నీ ఆరోపణలు తప్పిస్తే వాస్తవాలులేవని అన్నారు. గతంలోనూ అనేక ఆరోపణలు చేసినప్పటికీ ఒక్కటి కూడా నిరూపించలేకపోయారన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజలు వాస్తవాలను గ్రహించాలని అన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి సర్వే



ఆలయంలో కొలతలు తీసుకుంటున్న అధికారులు

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో గల శ్రీ ఉమా మహేశ్వరస్వామి ఆలయ పునః నిర్మాణం కోసం శనివారం ఎండోమెంట్ అధికారులు ఆలయ ప్రాంగణంలో సర్వే నిర్వహించి కొలతలు తీసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆలయ నిర్మాణానికి వాస్తు ప్లాన్, ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు డీఈ రాజేశ్వర్ స్థపతి దామోదర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఈఓ నరేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, ముఖ్య సలహాదారులు కొండోజు ఆంజనేయులు, జంగారెడ్డి, వెంకటేష్, భూపాల్, నర్సింహారెడ్డి, నర్సింహ, ఆలయ అర్చకులు లక్ష్మయ్యశర్మ, హరిబాబు శర్మ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



ప్రపంచ ధరిత్రీ దినోత్సవంలో పాల్గొన్న ఉపాధికూలీలు

రామన్నపేట : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సామాజిక కార్యకర్త వేముల సైదులు కోరారు. శనివారం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో మండలంలోని కక్కిరేణి గ్రామంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని ఉపాధి కూలీలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని మానుకోవాలని, చెట్లను విరివిగా పెంచాలని సూచించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు చెరుకు గోపమ్మ, ఎఫ్ఏ కన్నెబోయిన ఉదయశ్రీ, యాదయ్య, నర్సింహ, వెంకటనర్సింహ, మత్స్యగిరి, భగవంతు, సుమలత, సంధ్య, సత్తయ్య, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత



భిక్షమయ్యగౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న సర్పంచ్ నగేష్ తదితరులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో మే 3న నిర్వహించే బొడ్రాయి పండుగలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌కు స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఆధ్వర్యంలో శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆయన వెంట అఖిల పక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, గజరాజు కాశీనాథ్, లోడి వెంకటయ్య, భిక్షపతి, అనంతరెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజాపేట : రజక వృత్తిదారుల సంఘం మూడో మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో సంఘం నాయకులు పుల్లంగారి సిద్ధయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్లు తిరుమలేష్ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిద్దులు, మధు, రాములు, కనకయ్య, స్వామి, నవీన్, లక్ష్మయ్య, బాలయ్య, కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

రాజాపేట : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ ఎగురవేశారు. కార్యక్రమంలో సిద్దులు, నర్సింహులు, బాలరాజు, రమేష్, భిక్షపతి, పర్వతాలు, వీరయ్య, అంజి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ముస్లింలు శనివారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారికి ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షినెట్‌వర్క్



చౌటుప్పల్ : ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల, తదితరులు



రామన్నపేటలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరి : ప్రార్థనలు చేస్తున్న చిన్నారులు



బొమ్మలరామారం : మర్యాలలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



వలిగొండ : ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



రాజాపేట : కాశగూడెంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



యాదగిరిగుట్ట : యాదగిరిపల్లిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



భూదాన్‌పోచంపల్లి : నమాజ్‌లో పాల్గొన్న ముస్లింలు



బీబీనగర్‌లో..



ఆలేరురూరల్ : ఉపేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు



గుండాల : ఈద్గాలో ప్రార్థనలు



మోత్కూరులో..



ఆత్మకూరు(ఎం)లో..



భువనగిరి : ఈద్గా వద్ద ముస్లింలను చెక్ చేసి పంపిస్తున్న బాంబ్ స్క్వాడ్ సిబ్బంది



భువనగిరి : ఈద్గా వద్ద ప్రధాన రహదారిపై ఎండలోనే ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



భువనగిరి : ఈద్గా వద్ద బందోబస్తును పరిశీలిస్తున్న డీసీపీ రాజేశ్‌చంద్ర, ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐ



చౌటుప్పల్ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యురాలు స్రవంతి

బీజేపీ ఐటీ సెల్ కో కన్వీనర్‌గా ఉదయ్‌కిరణ్‌గౌడ్



ఉదయ్‌కిరణ్ గౌడ్

మోటకొండూర్ : మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన సుదగాని ఉదయ్‌కిరణ్‌గౌడ్ బీజేపీ ఐటీసెల్ భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఐటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఏర్పుల వెంకటరమణ శనివారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉదయ్‌కిరణ్ విలేకరులతో మాట్లాడారు. తన ఎంపికకు సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు.

పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం) : మండలంలోని రాఘవాపురంలో శనివారం పద్మశాలి సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా గుండు అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కూరపాటి భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా ముషం చంద్రమౌళి, కోశాధికారిగా ఎలగందుల అంబదాస్, సహాయ కార్యదర్శిగా ముషం వెంకటయ్య, కార్యవర్గ సభ్యులుగా గుండు సునీత, లక్ష్మి, సత్యనారాయణ, స్వామి, సత్తయ్య, ఆనంద్ ఎన్నికయ్యారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పదోవార్డు అన్నెపువాడ కాలనీలో రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను శనివారం వార్డు కౌన్సిలర్ బి.కళ్యాణ్‌చక్రవర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుమారస్వామి, వెంకన్న, శ్రీను, సైదులు, ఇంద్రశేఖర్, మల్లేష్ తదితరులున్నారు.

జంగాలు గౌడ్‌కు నివాళి

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారగోని జంగాలుగౌడ్ రెండో వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్తూపం వద్ద కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మారగోని ప్రసన్న, మొగుళ్ల శ్రీనివాస్, సంగిశెట్టి క్రిస్టఫర్, పలుసం రమేష్, సురకంటి వెంకటరెడ్డి, బంధారపు లింగస్వామి, సత్తయ్య పాల్గొన్నారు.

వాటర్‌క్యాన్ల పంపిణీ

రాజాపేట : మండల కేంద్రంలోని పలు కాలనీల్లో శనివారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్‌గౌడ్, నాయకులు వీరేషం, సురేందర్, వెంకటేశం, నవీన్‌కుమార్, ప్రశాంత్, విజయలక్ష్మి, భిక్షపతి పాల్గొన్నారు.

ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి

యాదగిరిగుట్ట : తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని, ఆ కుట్రలను పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణానికి చెందిన యువజన సంఘాల నాయకుడు ఆరె శివగౌడ్, యూత్ సభ్యులు, మహిళా సంఘాలతో కలిసి పట్టణంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని అభివృద్ధిని తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపెడుతుందన్నారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచిందన్నారు. కేసీఆర్ పాలనలోనే సంక్షేమ రాజ్యం సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్ సురేందర్, నాయకులు ఆవుల సాయి, శ్రీశైలం, రజినీకాంత్ తదితరులున్నారు.



బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ సునీత, డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలి

మున్సిపాలిటీని ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే గొంగిడి సునీత సూచించారు. స్థానిక మున్సిపాలిటీలోని 4వ వార్డులో సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ అభివృద్ధికి సహకరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు సీస విజయలక్ష్మీకృష్ణగౌడ్, బూడిద సురేందర్, నాయకులు వెంకటయ్య, శ్రీధర్ తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ప్రభుత్వ విప్ పరామర్శ

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని చొల్లేరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిన్నం శ్రీశైలం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శనివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, సర్పంచ్ తోటకూరి బీరయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మిట్ట వెంకటయ్య, భరత్ తదితరులున్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని ఈద్గా ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముస్లింలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె స్పందించి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ అతీమొద్దీన్, కరీం, హైమద్, అలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోటకొండూర్ : మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఆశవర్కర్ కందాడి సబిత ఇటీవల మృతి చెందింది. దీంతో మృతురాలి ఇద్దరు ఆడపిల్లలకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శనివారం రూ.40,500 చెక్కును ఎమ్మెల్యే నివాసంలో ఆర్థిక సాయం అందజేశారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ పొట్టిమర్రి వద్ద నిర్వహిస్తున్న గ్రామస్తుల రిలే నిరాహార దీక్ష కొనసాగుతుంది. శనివారం 256వ రోజు సాగిన దీక్షలో స్థానిక ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్యగౌడ్ రూ.20వేల నగదును దీక్ష కోసం ఆర్థికసాయంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, చల్లూరు చిన్నపోచయ్య, శ్రీనివాస్, సామల భాస్కర్, నాగేష్, గణేష్, ప్రశాంత్, కొమురయ్య, శ్రీనివాస్, శివ, బాలరాజు తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

ముంపు బాధితుల నిరసన దీక్ష

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపుకు గురవుతున్న లప్పానాయక్‌తండా గ్రామానికి పరిహారం చెల్లించాలని కోరుతూ ఆ తండావాసులు చేపట్టిన నిరసన దీక్షలు శనివారం 36వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు ఇచ్చిన హామీల మేరకు, ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందజేసి, దాతర్‌పల్లి గ్రామంలో పునరావాసాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ భూములకు సంబంధించిన 206ఎకరాలకు నష్టపరిహారం అందజేయాలని కోరారు. దీక్షలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : నిరసన తెలుపుతున్న లప్పానాయక్ తండావాసులు

ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలి

మోత్కూరు : ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తక్షణమే ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పాలడుగులో అకాల వర్షానికి తడిసిన వరిధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడం, ధాన్యం తూకాలను వెంటనే మొదలుపెట్టకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్రాలలో పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు, కాంటాలు, రవాణా వసతులు తూర్పారబట్టే యంత్రాలు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్నప్పటికీ ఆచరణలో విఫలమవుతున్నారని విమర్శించారు. ఆయన వెంట ప్రభాకర్, చంద్రయ్య, లక్ష్మణ్, మల్లేషం, రైతులు నర్సిరెడ్డి, పబ్బు హనుమయ్య, నర్సయ్య తదితరులున్నారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ నిరంతరం పని చేస్తుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, ఏఓ ముత్యాల నాగరాజు, మున్సిపల్, సింగిల్‌విండో వైస్ చైర్మన్‌లు బత్తుల శ్రీశైలం, చెన్నగోని అంజయ్య, సింగిల్‌విండో సీఈఓ ఎరుకల రమేష్, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, కౌన్సిలర్లు కాంశెట్టి శైలజ, బండమీది మల్లేష్, ఆలె నాగరాజు, బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పర్వతాలు, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, రాంరెడ్డి, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

మోటకొండూర్ : రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మొగులగాని మల్లేష్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని మాటూర్, అమ్మనబోలు గ్రామాల్లో పీఏసీఎస్ ఆలేరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిర, సర్పంచ్ పోతిరెడ్డి స్వప్నసైకాలబ్‌రెడ్డి, నర్మద, మల్లేష్ ఉన్నారు.

అడ్డగూడూరు : రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. మండలంలోని ధర్మారం, అడ్డగూడూరు, చొల్లరామారం, కోటమర్తి, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ సర్పంచ్‌లు నిమ్మనగోటి జోజి, బాలు, త్రివేణిదుర్గయ్య, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : ధర్మారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ అంజయ్య

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

గుండాల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కుసుమని హరిశ్చంద్ర అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి, మాసాన్‌పల్లి, రామారం, బండకొత్తపల్లి, తుర్కలశాపురం గ్రామాల్లో ఇంటింటికి సీపీఐ, మోటార్ సైకిల్ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా నిత్యావసర వస్తువుల సరుకుల ధరలు పెంచి సామాన్యులపై పెనుభారం మోపారని ఆరోపించారు. యాత్రలో పార్టీ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, మండల కార్యదర్శి శ్రీనివాస్, రామచంద్రయ్య, మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, కొమురయ్య, భిక్షం, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోడు భూములుకు పట్టాలివ్వాలి

సంస్థాన్ నారాయణపురం : రాచకొండ ప్రాంతంలోని రైతులుకు పోడు భూముల పట్టాలివ్వాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెల్లికంటి సత్యం కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి పాదయాత్ర శనివారం గంగమూలతండా, జనగాం, వావిళ్లపల్లి, చిల్లాపురం, లచ్చమగూడెంకు చేరుకుంది. ఈ సందర్భంగా జనగాంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. పాదయాత్రలో నాయకులు బచ్చనగోని గాలయ్య, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, మంచాల సైదులు, బెలిదె చంద్రశేఖర్,గాలయ్య, శేఖర్‌రెడ్డి, జంగయ్య, కళమ్మ, లింగమ్మ, నర్సింహ తదితరులున్నారు.



సంస్థాన్ నారాయణపురం : లంబాడీ మహిళలతో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి తదితరులు

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గానికి సీఎం రూ.45 కోట్లు మంజూరు చేసినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడులేనంతగా నిధులు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, ప్రధాన కార్యదర్శులు చిల్వేరు బాలనర్సింహ, లక్ష్మణ్, మల్లేశ్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

రవ్వ శ్రీహరి సేవలు ఎనలేనివి

మోత్కూరు : ఆచార్య రవ్వ శ్రీహరి తెలుగు భాషాభివృద్ధి కోసం చేసిన సేవలు ఎనలేనివని మోత్కూరు ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు అన్నారు. శనివారం ఆచార్య శ్రీహరి చిత్రపటానికి ప్రజాభారతి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన మృతి పట్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో ప్రజాభారతి మాజీ అధ్యక్ష, కార్యదర్శులు కె.మహేందర్, టి.మనోహరాచారి, మర్రి జయశ్రీ, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, ప్రతినిధులు బయ్యని వెంకటేశ్వర్లు, బయ్యని రాజు, యాకస్వామి, మనోహర్, రాజేశ్వరి, రాంప్రసాద్, చారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన గీత కార్మికుడు కారుపోతుల లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం మన మోత్కూరు వాట్సాప్ గ్రూపును ఆశ్రయించగా దాతలు, సభ్యులు స్పందించి రూ.72,700లను జమచేసి శనివారం లక్ష్మణ్‌కు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గనగాని నర్సింహ, వాట్సాప్ గ్రూపు ప్రతినిధులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మత్స్యగిరి, మంగేష్, శ్రీనివాస్, ఆరె శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖి గ్రామానికి చెందిన షేక్ అన్వర్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును శనివారం సర్పంచ్ దుర్గం స్వప్న నరేశ్, ఎంపీటీసీ చిల్లర జంగయ్యయాదవ్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కన్నెమోని కుమార్, జంగయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.